ఇబ్రహీంపట్నంరూరల్ :ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణతల్లికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆమనగల్లు : తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్

చేవెళ్లటౌన్: తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

అస్తిత్వాన్ని దెబ్బ తీశారు

- ప్రత్యేక రాష్ట్ర ఆత్మగౌరవంపై దాడి చేసేలా కాంగ్రెస్ కుట్రలు
- రేవంత్ సర్కార్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ తల్లి విగ్రహంగా మార్చారు
- బీఆర్ఎస్ నాయకుల మండిపాటు
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకం

కడ్తాల్, డిసెంబర్ 10 : తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని దెబ్బతీసేలా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నదని మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ మండిపడ్డారు. సచివాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అపచారానికి నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం మండల కేంద్రంలో పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణతల్లి విగ్రహానికి పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డితో కలిసి ఆయన క్షీరాభిషేకం నిర్వహించి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై విషం కక్కుతున్నదని విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు లక్ష్మణాచారి, మాజీ ఎంపీటీసీ గోపాల్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్‌అలీ, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు నర్సింహ, నాయకులు రామచంద్రయ్య, వెంకటేశ్, మహేశ్, కృష్ణ, అంజి, రాఘవేందర్, గణేశ్, శ్రీను, కృష్ణ, శ్రీకాంత్, రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వద్దురా... తెలంగాణ తల్లి ముద్దురా..

ఇబ్రహీంపట్నంరూరల్ : మార్పు తీసుకొస్తామంటూ.. అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం మూర్ఖత్వమని బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు జెర్కోని రాజు అన్నారు. తెలంగాణతల్లి విగ్రహాన్ని మార్చడాన్ని నిరసిస్తూ ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణతల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణతల్లి విగ్రహాన్ని మార్చడం అత్యంత మూర్ఖత్వమన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు, బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజ్‌కుమార్, కౌన్సిలర్ మంద సుధాకర్, నాయకు లు యాచారం రవిందర్, మంద సురేష్, కొండ్రు ప్రవీణ్, వినోద్, కర్నె అరవిందర్, వీరేష్, కరుణాకర్,మహేష్, కిరణ్, సురేష్, శివ, మైసయ్య, జలందర్, రవి, నానిరెడ్డి పాల్గొన్నారు.

హస్తం గుర్తుతో ఉన్న తెలంగాణ తల్లి మాకొద్దు

ఆమనగల్లు : హస్తం గుర్తుతో ఉన్న తెలంగాణ తల్లి మాకొద్దని ఆమనగల్లు మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం పట్టణంలోని కోర్టు ఆవరణలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి ఆయన క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు చుక్క నిరంజన్ గౌడ్, ఎంగలి రఘు, గుత్తి బాలస్వామి, సురేందర్‌రెడ్డి, శ్రీనునాయక్, నాయకులు వెంకటేశ్, యాదయ్య, జగన్, గణేశ్, రమేశ్, మహేశ్, గణేశ్, భాస్కర్, ఆనంద్, దేవేందర్, విక్రం, మహిళలు పాల్గొన్నారు.

తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బ తీస్తున్న కాంగ్రెస్

మొయినాబాద్ : తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసే కుట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని, వారు చేస్తున్న దుర్మార్గమైన పనులను ప్రజలు చీదరించుకుంటున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి, సీనియర్ నాయకులు కొత్త నర్సింహారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో పాత తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎంఏ రవూఫ్, దారెడ్డి వెంకట్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, పూసల పరమేశ్, షాబాద్ ప్రవీణ్, భాస్కర్, అమ్జద్, రవి పాల్గొన్నారు.

కడ్తాల్: తెలంగాణతల్లికి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ తల్లిగా మార్చడం దారుణం

చేవెళ్లటౌన్ : తెలంగాణ తల్లిని ఈ ప్రభుత్వం కాంగ్రెస్ తల్లి గా మార్చడంతో తెలంగాణ తల్లి కన్నీరు పెడుతున్నదని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, చేవెళ్ల నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి ఆరోపించారు. చేవెళ్లలోని పోలీసు స్టేషన్ ఎదుట పార్టీ అధ్వర్యంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బేగరి నర్సింహులు, మాజీ సర్పంచ్ గణేశ్, మాజీ ఎంపీటీసీలు ఎల్లయ్య, సత్యనారాయణ చారి, డైరెక్టర్లు పామెన వెంకటేశ్, శయాజ్, నాయకులు రాఘవేందర్, శ్రీనివాస్, మల్లేష్, శేరి రాజు, మాణిక్య రెడ్డి, విగ్నేశ్ గౌడ్, అను, కృష్ణ ఉన్నారు.

వికారాబాద్‌లో..

వికారాబాద్ : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీఆర్ఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నివాసంలో తెలంగాణ తల్లి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు గోపాల్, రామస్వామి, అనంత్‌రెడ్డి, పార్టీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సురేష్, పాండు, బాబ్యానాయక్, మల్లేశం పాల్గొన్నారు.

రావులపల్లిలో..

మర్పల్లి : మండల పరిధిలోని రావులపల్లిలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఉద్యమ సమయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అంజయ్యగౌడ్, ఎంపీటీసీ రవీందర్, నాయకులు నరేందర్‌రెడ్డి, రాంచందర్, కార్తకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాడ్గులలో..

మాడ్గుల : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ తల్లి చిత్రపటానికి నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలోని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్, లాలయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ చంటీ, శేఖర్, యాదయ్య, విజయ్ నా యక్, చెన్నకేశవులు, జబ్బార్, రవి, రామస్వామి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్: తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన టీఆర్ఎస్ నేతలు

వికారాబాద్ : తెలంగాణ తల్లి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మర్పలి : రావులపల్లిలో తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం చేసిన నాయకులు

మాడ్గుల : తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

న్యాయం జరిగేలా కృషి

వినతులను స్వీకరిస్తున్న ఏకసభ్య విచారణ కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ తదితరులు

- ఏకసభ్య విచారణ కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్
- ఉపకులాల నుంచి వినతులు స్వీకరణ

ఆదిబట్ల, డిసెంబర్ 10 : ఎస్సీ వర్గీకరణపై ఉపకులాల వినతులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఏకసభ్య విచారణ కమిషన్ ఛైర్మన్, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి డాక్టర్ షమీమ్ అక్తర్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా అక్తర్ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోచారంలో పర్యటించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో పర్యటించి అక్కడి వారితో మాట్లాడి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎస్సీ వర్గీకరణపై ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో బహిరంగ విచారణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు దళిత సంఘాల నాయకుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. మాలలు, మాదిగలు, జంగాలు, చిందుల, బేడ బుడగ జంగాలు, బైండ్ల మంగులతో పాటు వివిధ వర్గాల ప్రతినిధులు అక్తర్‌కు వినతులు అందచేశారు. ఈ సందర్భంగా అక్తర్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేక అధ్యయనం కోసం ప్రతిపాదనలు, వినతులు కీలకమన్నారు. న్యాయపరమైన అంశాలు, సామాజిక పరిస్థితులను పరిశీలించేందుకు ప్రభుత్వం బహిరంగ విచారణ ఏర్పాటు చేసినదని తెలిపారు. మీ వినతులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రామారావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలి

పరిగి : ఎస్సీ, ఎస్టీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలని మాల మహానాడు వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు సుల్తాన్‌పూర్ వెంకటయ్య కోరారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ జస్టిస్ డాక్టర్ శమీమ్ అక్తర్‌ను మాల మహానాడు నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. జనాభాకు అనుగుణంగా పెంచిన రిజర్వేషన్ల ద్వారా లబ్ధిపొందని కుటుంబాలను గుర్తించి తమిళనాడులో అమలవుతున్న విధంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో పెంచిన రిజర్వేషన్లను ఆ వర్గాలకు అదనంగా అందించి మిగతా ఎస్సీ, ఎస్టీలపై ఎలాంటి ప్రభావం పడకుండా చూడాలని కోరారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమ పథకాల అర్హతను రూ.2లక్షల సంవత్సర ఆదాయ పరిమితి పెంచుతూ ఈడబ్ల్యూఎస్ వారికి ఉన్న సీలింగ్ వార్షికంగా రూ.8లక్షలు, 5 ఎకరాల భూమి కలిగిన వారందరికీ అవకాశం కల్పించాలన్నారు. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లను రాష్ట్రంలో పెంచుతూ చేసే చట్టాలను భారత రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో పొందుపరిచి రిజర్వేషన్ల రక్షణ భరోసాను కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు వెంకటేశ్, సైదిపల్లి రాములు, స్వామి, లక్నాపూర్ యాదయ్య పాల్గొన్నారు.

ఎస్సీలకు న్యాయం చేయాలి

నవాబుపేట : రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల విచారణ కమిషన్ ఎదుట హాజరైన రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ కో కన్వీనర్ (దళిత రత్న అవార్డు గ్రహీత) బి. శివరాజ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మరోసారి పునరాలోచన చేసి ఎస్సీలకు నిజమైన న్యాయం చేయాలని లేనిపక్షంలో రాబోయే తరానికి ఇబ్బందులు తీవ్రంగా ఉంటాయనే భయాన్ని వ్యక్తం జేశారు. ఎస్సీల వర్గీకరణ అనే అంశమే రాజ్యాంగ విరుద్ధమని తాము కూడా తీర్పు కాపీని చదవమని తెలిపారు. వర్గీకరణ ఎవరీ కోసం చేయాలి ఎందుకోసం చేయాలి పార్లమెంట్‌లోని అంశాన్ని రాష్ట్రాలు తామ చేతుల్లోకి తీసుకోరాదని రాజ్యాంగంలో స్పష్టంగా ఉందని గుర్తుజేశారు. అంతకు ముందు కమిషన్‌కు వర్గీకరణ చేయవద్దని వినతి పత్రాన్ని అందజేశారు.

పకడ్బందీగా గ్రూప్-2 పరీక్షలు

- సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి
- కలెక్టర్‌నారాయణరెడ్డి
- సంబంధిత అధికారులతో సమీక్ష

రంగారెడ్డి : సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర నారాయణరెడ్డి

రంగారెడ్డి, డిసెంబర్ 10 : ఈ నెల 15, 16 తేదీల్లో జరిగే గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ నారాయణరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముధాయ భవనంలోని సమావేశ మందిరంలో పోలీసు నోడల్ అధికారులు, అన్ని శాఖల అధికారులతో గ్రూప్-2 పరీక్ష నిర్వాహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఈనెల 15న రెండు పేపర్లు ఉంటాయని, ఉదయం 10నుంచి 12.30 గంటల వరకు మొదటి పేపర్, మధ్యాహ్నం 3నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండో పేపర్ ఉంటుందని, 16న రెండు పేపర్లు ఉంటాయని తెలిపారు. అభ్యర్థులను పరీక్షకు ఉదయం 8.30 నుంచి 9.30గంటల వరకు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారని, ఆ తర్వాత గేట్లు మూసివేస్తారని, ఆలస్యంగా వస్తే అభ్యర్థులను అనుమతించరని తెలిపారు. పోలీసు నోడల్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అదికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని కోరారు.

90 పరీక్షా కేంద్రాలు..

ఈ గ్రూప్-2 పరీక్షకు జిల్లాలో 90 పరీక్షా కేంద్రాల్లో 56,883మంది అభ్యర్థులు రాస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఫ్లయింగ్‌స్క్వాడ్స్, ఐడెంటిఫికేసన్ అదికారులు శాఖాపరమైన అధికారులు, నోడల్ అధికారులు చేయాల్సిన పనులపై అదనపు కలెక్టర్ వివరించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని, మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్స్ వస్తువులతో రాకూడదని పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 144సెక్షన్ విధించి, రక్షణ చర్యలు తీసుకుని ఆ ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తామన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సదుపాయం సరి చూసుకోవాలని, టాయిలెట్స్, తాగునీరు, అన్ని మౌలిక వసతులు కల్పించాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, నోడల్ అధికారులు రీజినల్ కోఆర్డినేటర్లు, రూట్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

వికారాబాద్, డిసెంబర్ 10 : జిల్లాలో గ్రూప్-2 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం లో డిసెంబర్ 15, 16 తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్లు, రూట్ ఆఫీసర్స్, ఇన్విజిలేటర్లతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించేందుకు 30 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఆయా తేదీల్లో ఉదయం 10 నుంచి 12.30 వరకు, మధ్యాహ్నం 3 నుంచి 5.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. వికారాబాద్ రీజినల్ పరిధిలో 19, తాండూర్ రీజినల్‌లో 11 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 10,381 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. వికారాబాద్ మండల పరిధిలో 14, పూడూరు పరిధిలో ఒకటి, పరిగి పరిధిలో 4, తాండూర్ పరిధిలో 11 పరీక్షా కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇన్విజిలేటర్లు, శాఖాపరమైన అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించేందుకు చర్య లు తీసుకోవాలన్నారు. పరీక్షా పత్రాలను బందోబస్తు, ఎస్కార్ట్‌తో తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు.

టీపీసీసీ సూచనల మేరకు..

అభ్యర్థులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనలు పాటించాలని కలెక్టర్ సూచించా రు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్స్ వస్తువులతో రాకూడదన్నారు. పరీక్ష కేం ద్రాల వద్ద 144 సెక్షన్ విధించి, ఆ ప్రాంతం లో జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తామన్నా రు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సదుపాయం సరి చూసుకోవాలని, టాయిలెట్స్, తాగునీరు, అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ అంతరా యం రాకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థుల సౌకర్యార్థం బస్సుల సమయాలను మా ర్చాలని సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

సమావేశంలో అదనపు ఎస్పీ టీవీ హనుమంత రావు, అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, ఆర్డీవో వాసు చంద్ర, పబ్లిక్ సర్వీస్ రీజినల్ కోఆర్డినేటర్లు నరేంద్ర కుమార్, అరవింద్ రెడ్డి, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నెమత్ అలీ, తహసీల్దార్లు, గ్రూప్ 2, పరీక్షల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సోమవారం ప్రజావాణి రద్దు..

ఈ నెల 16న గ్రూప్ -2 పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో అధికారులు పరీక్ష విధులకు హాజరవుతారని కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆరోజు నిర్వహించే ప్రజావాణిని రద్దు చేస్తున్నామని తెలిపారు.

తాండూరు సీసీఐలో సమస్యలు పరిష్కరించండి

తాండూరు రూరల్, డిసెంబరు 10 : తాండూరు మండల పరిధిలోని కరణ్‌కోటలోని సీసీఐ ఫ్యాక్టరీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని చేవెళ్ల ఎంపీ కొండా విశేశ్వరరెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామిని ఢిల్లీలో కలిసి వినతి పత్రం అందజేశారు. సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) తాండూరులో సిమెంట్ ఉత్పత్తులు తగ్గిపోయాయని ఎంపీ, కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. సిమెంట్ కర్మాగారంలో ఆధునిక టెక్నాలజీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో సిమెంట్ ఉత్పత్తి బాగా ఉండేదని తెలిపారు. సీసీఐలోని కార్మిక, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించారు. కార్మిక, ఉద్యోగుల కోసం వెంటనే ఈఎస్ఐ దవాఖానను వెంటనే నెలకొల్పేందుకు కృషి చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించేందకు కృషి చేస్తానని కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

జిల్లాలో 4982 పోలింగ్ కేంద్రాలు

సమావేశంలోమాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుబీర్

వికారాబాద్, డిసెంబర్ 10 : జిల్లాలో ని గ్రామ పంచాయతీల ఎన్నికల ని ర్వహణకు 4982 పోలింగ్ కేంద్రాల ను గుర్తించినట్లు అదనపు కలెక్టర్ సు ధీర్ తెలిపారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల అంశం పై మంగళవారం జిల్లా స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 585 పంచాయతీలు, 4,982 వార్డులు ఉన్నాయని, ఇందు కోసం మొత్తం 4,982 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. వీటిలో 200 లోపు ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు 4,129 ఉన్నాయని, 201-400 మధ్య ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు 796 ఉన్నాయని, 401నుంచి 650 పైన ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు 57ఉన్నాయని గుర్తించామన్నారు. పోలింగ్ కేంద్రాల విషయంలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. తదుపరి డిసెంబర్ 12వ తేదీన ఎంపీడీవోల ఆధ్వర్యంలో మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహిస్తామనితెలిపారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రేపు జాబ్ మేళా

వికారాబాద్, డిసెంబర్ 10 : జొమాటోలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ ఒక ప్రకటన తెలిపారు. జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం, పట్టణంలోని ఐటీఐ క్యాంపస్‌లో ఈ నెల 12న ఉదయం 10.30 గంటలకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జొమాటోలో సుమారు 50 డెలివరీ భాగస్వామి పోస్టులు ఉన్నాయని వీటికి 18 ఏండ్లు పై బడిన వారందరూ అర్హులన్నారు. ఈ ఉద్యోగానికి తప్పనిసరి స్మార్ట్ ఫోన్ అవసరమని, విద్యార్హత అవసరం లేదన్నారు. ఈ ఉద్యోగాలు హైదరాబాద్‌లో ఉన్నాయని, అవసరమయ్యే సిబ్బందిని ఈ జాబ్ మేళా ద్వారా ఎంపిక చేసుకుంటారని తెలిపా రు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్‌ను 9676047444 నంబర్ ద్వారా సంప్రదించాలని తెలిపారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

డీఈవోకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

రంగారెడ్డి, డిసెంబర్ 10 (నమస్తే తెలంగాణ) : విద్యారంగంలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్‌రావుకు పీఆర్‌టీయూ తెలంగాణ ఉపాధ్యాయ సంఘం నాయకులు వినతిప త్రం అందజేశారు. పదో తరగతి మూ ల్యాంకనం విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలని, సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉపాధ్యాయులకు గౌరవ వేతనం వెంటనే చెల్లించాలని, వివిధ పాఠశాలల్లో అదనంగా ఉన్న ఉపాధ్యాయులను అవసరమైన స్కూళ్లలో అడ్జస్ట్‌మెంట్ చేయాలని, 50కి మించి విద్యార్థులు ఉన్న పాఠశాలలకు తరగతి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని, అన్ని ఉన్నత పాఠశాలలకు ఫిజికల్ డైరెక్టర్‌ను కేటాయించాలని కోరా రు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పీఆర్‌టీయూ నాయకులు కాటన్‌పల్లి కేశవులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.